# అవతలి వైపు



శ్రీపాద స్వాతి

# అవతలివైపు

కథల సంపుటి

శ్రీపాద స్వాతి

సూర్య ప్రచురణలు
హైదరాబాద్

# *Avathali vaipu*

A collection of short stories

By **Sripada Swatee**

© Sripada Swatee

*First Edition* : 2013

*Price* : ₹ 100/-

*For Copies* :

**Sripada Swatee**
16-2-701/D/2
Upstairs, Anand Nagar Colony,
Malakpet, Hyderabad - 500 036
Ph : 040-6581 1258
Email: swatee53@gmail.com

&

**All leading Book shops**

*Book Production* :

'Pustaka Shilpi'
**T. Muralidhar Gowd**
9393 176 552

*Cover design* :
**Swapna**

*D.T.P.* :
**K.B.T. Kondaiah**

*Published by* :
**Surya Prachuranalu**
37/202, Rammohan Towers
Huda Complex, Saroornagar
Hyderabad - 500 035

*Printed at :*
**Karshak Art Printers**
(*Multicolour Printers & Designers*)
40-APHB, Vidyanagar, Hyderabad - 500 044
Ph : 040-2761 8261

# మందహాసాల మధ్య మానసిక వైక్లబ్యాలు

*(జలుబుకు- మిరియాల కషాయమా లేక ఇన్‌హేలరా?)*

**- మునిపల్లె రాజు**

*కేంద్రసాహిత్య అకాడమీ పురస్కార గ్రహీత*

**ఎ**ప్పుడో సి.వి.కృష్ణారావుగారింట్లో పరిమిత సభ్యుల ఆత్మీయ కవి సంధ్య- "నెల నెలా వెన్నెల్లోనో", అప్పుడప్పుడు త్యాగరాయ గానసభ మినీహాల్లో 'లేఖిని' వనితా సమాఖ్య ఆవిష్కరణ సభల్లోనో- పరిచయం ఏర్పడినంత మాత్రాన- ఆమె రచనలమీద ఒక సమీక్ష చేయటం సాధ్యం కాదు అన్నాను నేను- మురళీధరగౌడ్‌తో. ఎందుకంటే అతడే స్వాతి శ్రీపాదగారి- ప్రస్తుత కథా సంపుటి- "అవతలివైపు" పుస్తకం అచ్చువేస్తున్నాడు కనక. అప్పటివరకూ ఆమె ఒక E.L.T.గానే తెలుసు. ఒక English Language Teacher కు యిన్ని ప్రక్రియల్లో పరిచయం పాండిత్యం వుండటం అరుదు అనుకొనే వాణ్ణి.

ఆమెది బహుముఖీనమైన కృషి. ఆ కృషిలో లోతైన చైతన్య స్రవంతి. ఆమె Indo-Anglian కవిత్వం, నవలారచన, కథానికా సాహిత్య మర్మాల మథనం- ముఖ్య మాధ్యమాలు.

మాన్యులు- ప్రొ॥ వి.వి.బి.రామారావుగారూ, నిరంతర కవితాధ్యాని- కె.శివారెడ్డి- "తెలుగు సాహిత్యం ఆంగ్ల అధ్యాపకుల చేతుల్లో పదిలంగానే వుంది" అని లైటర్ వీన్-లో అన్నా- వున్న సత్యాన్నే బహిరంగం చేస్తున్నారని- స్వాతి శ్రీపాద రచనల్ని ముందేసుకొని పుటలు తిప్పుతుంటే- గొప్ప విశ్వాసం కలిగింది. ఔచిత్యమూ కనిపించింది.

Indo-Anglican కవులు- కొద్దిమంది మాత్రమే ఆంగ్ల భాషాలోకంలో ప్రసిద్ధులైనారు- డామ్‌మొరేస్, శ్రీనివాస్ రాయప్రోల్, కొల్హాట్కర్ యింకో పార్థీ ఆయన- యిత్యాదులు. కారణం పాశ్చాత్యులకూ మనకూ మధ్యగల సాంస్కృతిక వ్యత్యాసం. ఎంతకాదనుకొన్నా మనం హృదయవాదులం. చాలా లోతైన సెంటిమెంట్స్ అప్రయత్నంగా దొర్లుతుంటాయి. అవతలి వారు మేధోజీవులు. Stiff upper Lip. తండ్రి చనిపోయినా పెద్దగా ఏడవగూడదు. పదిమందికీ కన్నీళ్లు కనబడగూడదు. శబ్ద ప్రయోగంలో గూడా ముక్కస్యముక్కర్థం- మన అలవాటు వాళ్లకు ఇమడదు.

ఇన్ని సంప్రదాయాల శృంఖలాల మధ్య గూడా అవలీలగా కొన్ని అనువాదాలు చేసింది. ఆమె కేంద్రీయ విద్యాలయాల శిక్షణానుభవం అందుకు తోడ్పడింది. మహా విమర్శక విశ్లేషక శిఖామణి కీ॥శే॥ వడలి మందేశ్వరరావుగారు గొప్ప ఉదాహరణ.

ఇట్టి రచయితల్లో, వృత్తి ప్రవృత్తి సమ్మేళనం కన్పించినా, అదృశ్యంగా ఈ భావుక పథికులకు కొన్ని డైలామాలు (విచికిత్సలు) వుంటాయని నా అనుమానం. ఇన్ని ప్రక్రియల కూడలి మీద– అన్ని దిక్సూచికల దృశ్యం– ఏ మార్గం? ఏ పథం?– అన్న సంశయాకుల క్షణాలు తటస్థించక మానవు.

బహుశః సృజనాత్మక పథంలో కథానికనూ, అనుసృజనాత్మక పట్టికలో అనువాదాన్ని– ఆమె ఎంచుకోవచ్చని నా ఊహ. ఏది ఏమైనా ఆమె ఇప్పుడు గొప్ప (తరగని) సృజనాత్మక నేపథ్యంలో నిలిచివుంది. ఆ నేపథ్యం కొంత లౌకిక దృష్టి, దాని వెన్నంటే కొంత తాత్త్విక పరిశీలనాదృష్టి. ఇక్కడ– ఒక అంతర్యుద్ధం అనివార్యం.

ఆ అనివార్యతను రచయిత యొక్క సాంఘిక సాంస్కృతిక సామాజిక నేపథ్యం నిర్ణయిస్తుంది. ఆ నేపథ్యం– మధ్యతరగతి సంక్లిష్ట మనస్తత్వం అస్తిత్వమా– వాళ్లది అభద్రతా భావ డోలిక. ఆదర్శమా– మహోన్నత మానవతా దర్పణం. కొంచెం మెట్ట వేదాంతం. ఎక్కువ భాగం పరంపర. అందులోనే ఇరుకు బాటలు, అందులోనే ఆకాశం అంత ఎత్తుగల విశాల స్వప్నాలు.

ఈ civil war చాలా కథల్లో గోచరమవుతుంది. ఆమె శైలీ ప్రవాహ వేగంతో పఠితను ఆ బలమైన గాలి– ముందుకు తోస్తూనే వుంటుంది. అరిషడ్వర్గాలు, పశ్చాత్తాపాలు, అంతర్మథనాలు, క్షణికావేశాలూ, శాశ్వత ముద్రలూ– మానవుడి సవాలక్ష మానసిక చలనాలు అనిశ్చితాలూ– అన్నిటి మధ్యా పరస్పర సంయమనంతో కూడిన సంఘర్షణలు– సభ్యతా లోక Rules ప్రకారమే తటస్థిస్తాయి. అది శ్రీపాద స్వాతి రచనా యోచనా సామర్థ్యానికి గీటురాయి.

ఒక గొప్ప మిడిల్‌క్లాస్ మానవతా గేయం ఈ కథల్లో – తీర్థయాత్ర– అనేది. పాశ్చాత్య లాక్షణికత దృష్ట్యా– ఇది B.F.Skinner గారి Behaviourism కథ. మన సంప్రదాయ దృష్ట్యా పరికిస్తే ఇదొక భావభూతి వేద సూక్తం.

ఎన్నేళ్లనుండో ఎదురుచూస్తున్న స్వల్ప ఆనంద డోలిక, చివరి క్షణంలో పుటుక్కున తెగిపోయినా "యజ్ఞఫలం" దక్కకటంలోనే పరమార్థం వుందని చెప్పటం, మధ్యతరగతి మానిషులకే చెల్లు. ఈ నేపథ్యంతో ఆమె కథలన్నీ పరిశీలించండి.

వేలాది తిట్లు, తిమ్ములు, ఈసడింపులు, హేళనలకు– ప్రతిసారీ– గురి అవుతున్న మధ్యతరగతి జీవన ధర్మాన్ని కేతనంగా ఎత్తిన ఈ కథారచయిత్రి స్వాతి శ్రీపాదకు ముందెంతో ఆశావహ భవిష్యత్తు వుంది. ఎక్కడ? ఆంధ్ర సారస్వతలోకంలో, నా మాట ఎన్నడూ వమ్ము కాలేదు. శుభమ్ (సంపూర్ణం).

# విషయ సూచిక


| | | |
|---|---|---|
| 1. | అవతలివైపు | 15 |
| 2. | ఆకాశానికి నిచ్చెన | 21 |
| 3. | బతుకమ్మ | 29 |
| 4. | అవునా!నిజమేనా? | 33 |
| 5. | దూరపు కొండలు | 39 |
| 6. | బాంధవ్యం | 45 |
| 7. | కిట్టీ పార్టీ | 52 |
| 8. | చింతామణి–సినిమా గోల | 57 |
| 9. | పాఠం | 61 |
| 10. | క్షమయా ధరిత్రి... | 71 |
| 11. | పరలోకానికి... | 76 |
| 12. | తేడా | 83 |
| 13. | రుణానుబంధ రూపేణా... | 91 |
| 14. | శాంతసుందరీ... షాపింగ్ సరదా | 96 |

15. గతమే రేపటి ఒక భవిష్యత్తు ---------------------- 101

16. నేను సైతం... ------------------------------ 105

17. ప్రక్షాళన పిచ్చి ------------------------------ 112

18. సహజీవనం ------------------------------ 117

19. చిరుకానుక ------------------------------ 123

20. మంచు తెరలూ వెలుగు రేఖలూ ------------------- 129

21. అమ్మ ------------------------------ 135

22. మయసభ ------------------------------ 141

23. నాకు నువ్వూ నీకు నేనూ ---------------------- 146

24. తీర్థయాత్రలు ------------------------------ 151

25. సమతూకం ------------------------------ 157

26. వెలిగించిన చిన్న దీపం ---------------------- 162

27. ఆ వైపున ------------------------------ 167

28. నాగవల్లి ------------------------------ 172

29. వరలక్ష్మీ వంటల పోటీ ---------------------- 178

30. తెగింపు ------------------------------ 181

# 1

# అవతలివైపు

**ఖ**ళ్ళు ఖళ్ళున దగ్గు. దగ్గొచ్చినప్పుడల్లా ఊపిరాడక ప్రాణం పోయినట్టవుతోంది. కాని మళ్ళీ నెమ్మదిగా తేరుకోడానికి అరగంటైనా పడుతోంది. పక్కటెముకలు, పొట్ట కండరాలు దగ్గొస్తోందంటేనే నొప్పితో బిగదీస్తున్నాయి. దగ్గుమందు తీసుకుంటే ఒకటే మత్తు. చివరకు బాత్‌రూంకి వెళ్ళడం కూడా ఇబ్బందే!

ఉక్కిరి బిక్కిరయ్యే ఆ క్షణాల్లోనూ చిత్రం! కళ్ళ వెనుక కదులుతున్నది మాత్రం వసంత మొహం. జీవితమంతా ఆమెను ద్వేషించాడు. రకరకాలుగా హింసించాడు. చివరకు ఇల్లొదిలి వెళ్ళేవరకూ ఊరుకోలేదు. అలాంటిది ఇప్పుడు ఇన్నేళ్ళ తరువాత క్షణక్షణం వెన్నాడుతున్నది వసంత.

ఎందుకు– ఈ ఏకాంతంలో కూడా ఎందుకింత ఆత్మవంచన? నిజంగా ద్వేషించావా? ఒక్కసారి ఆలోచించుకో! అని మనస్సాక్షి నిలదీసినప్పుడు నన్ను నేను వంచించుకోలేక పోయాను.

తను రావడమే నా హృదయంలో ఓ పెద్ద సంచలనం.

“తొలిసారి మిమ్మల్ని చూసింది మొదలు...” ఆ పాట ఎవర్రాసారో కాని ఎంత అనుభవించి రాసారా అనిపిస్తుంది. అసలు దురదృష్టం కాకపోతే ఆ బాపు బొమ్మలాంటి ముద్దుగుమ్మ నాకు దొరక్క పప్పుసుద్ద లాంటి అన్నయ్యకు దొరకడం... రెపరెపలాడే ఆ పెద్ద కళ్ళు ఎన్ని మధురాతి మధుర భావాలను ఒలకబొయ్యగలవు? మాట్లాడకుండానే రాయబారాలు జరపటం– ఆ విద్య ఆమె కొక్కతికే తెలుసు.

అన్నయ్య పెళ్ళి చేసుకుని ఆమెను ఇంటికి తీసుకురావడమే ఒక సంచలనం. చెప్పాపెట్టకుండా అంతపని చేస్తాడని ఎవ్వరూ ఊహించనైనా లేదు–ఇంటికి పెద్దవాడై.

నో ఆ పెద్దరికాన్ని కొనసాగనివ్వను. ఆ క్షణం నించే మొదలు. అమ్మా నాన్నను నా చెప్పుచేతుల్లో ఉంచుకుని నేను రంగం నడిపించాలి. ఏదో రకంగా నా అధీనంలోకి రావాలి అందరూ– చివరకు వసంతతో సహా.

కనీసం ఆ ఆశైనా తీరాలి.

మొదటిరోజే అన్నయ్యకు ఆవిడంటే ఉన్న గౌరవమేమిటో తెలిసిపోయింది. అందరికీ వరసగా పళ్ళాలు పెట్టి వడ్డిస్తోంది అమ్మ.

"ఇదేమిటి అమ్మా..." వంకాయ రొయ్యల కూర వంక చూస్తూ అడిగాడు.

అదే చెప్పింది అమ్మ.

"ఒద్దొద్దు ఆ పళ్ళెం తీసెయ్. తను తినదు, నేనూను" అంటూ రెండు పళ్ళాలు పక్కకు జరిపేశాడు. అంతే ఆ తరువాత అన్నయ్య పక్కా శాకాహారిగా మారిపోతాడని ఎవరూ ఊహించలేదు.

నా మనసు భగ్గుమంది. కారణం వసంత కళ్ళల్లో కనిపించిన కృతజ్ఞత. సరిగ్గా అలాంటి భావమే నాక్కావలసింది. అది నాకు దక్కకుండా అన్నయ్యకు దక్కడం... ఇన్ టాలరెబుల్.

"ఈ ఇంటికి వచ్చాక ఈ పద్ధతులకు అలవాటు పడవలసిందే"– కొంచెం కరుగ్గానే ధ్వనించాయి నా మాటలు. అయినా ఎవరూ పట్టించుకోలేదు. అది మొదలు ఈ ప్రచ్ఛన్న యుద్ధానికి.

ఇద్దరూ ఇంట్లో లేనప్పుడు అమ్మనూ నాన్ననూ వేడి మీద ఎంత వంచాలో అంతగానూ వంచాను.

"ఇంటికి పెద్దవాడై ఉండి, మీ లెఖ్ఖలేదన్నట్టు ఇలాగచెయ్యడం. మీరెందుకు ఆయనకు పెద్దరికం అంటగట్టాలి" అంటూ పట్టీ చివరకు అన్నయ్యకు బాధ్యతలే తప్ప హక్కులు లేవని తేల్చి చెప్పాను.

చదివినది మెడిసిన్ గనక నా అవసరం ఉండి తీరుతుంది గనక నా మాట వింటేనే వారిని చూసేదనీ, లేదంటే పట్టించుకోననీ చెప్పేశాను. ఇద్దరికీ దిగిరాక తప్పలేదు. ఇహ నా యుగం ఆరంభమయింది.

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=1583**

*** * ***